# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2
# మాదిరి ప్రశ్నాపత్రం

సమయం : 2 1/2 గం॥

విద్యార్థి పేరు: ............................ విషయం : సామాన్యశాస్త్రం

రోల్ నెంబర్ : .............................. . తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర I | వి.ప్ర II | వి.ప్ర III | వి.ప్ర IV | వి.ప్ర V | వి.ప్ర VI | వి.ప్ర VII | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 5 | 3 | 2 | 2 | 2 | 3 | 3 | |
| గ్రేడు | | | | | | | | |

---

## 1. విషయావగాహన

1. అన్ని ఆహార అంశాలు ఉన్న ఆహార పదార్థాల జాబితాను తయారు చేయండి?
2. నేయడం, అల్లడం మధ్య తేడాలు ఏమిటి?
3. మన ఇంటిలో వెంటిలేటర్లను ఎక్కడ నిర్మిస్తారు? ఎందుకు?
4. నిత్య జీవితంలో ఒకటికన్నా ఎక్కువ ప్రతిబింబాలు ఏర్పడే సందర్భాలకు ఉదాహరణలివ్వండి?
5. క్రిందివానిని జతపరచుము:

| | | |
|---|---|---|
| i ) ఘటం | ( ) | ఎ) విద్యుత్ ప్రవాహాన్ని పంపడం, ఆపివేయడం |
| ii ) స్విచ్ | ( ) | బి) రక్షణ పరికరం |
| iii ) వలయము | ( ) | సి) విద్యుత్ ప్రవాహం పూర్తికావడం |
| iv ) ఫ్యూజ్ | ( ) | డి) రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మార్చడం |

## 2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

6. మీ గ్రామ పరిసర ప్రాంతంలోని వాతావరణాన్ని ఏ ఏ అంశాల ఆధారంగా ఊహిస్తారు?
7. తుఫాను ప్రభావాన్ని తెలుసుకోవడానికి దాని ప్రభావానికి గురైన వ్యక్తులతో ఇంటర్వ్యూ చేయడానికి ప్రశ్నలను తయారు చేయండి.
8. నువ్వు "వాన్ హెల్మాంట్" అభిప్రాయాన్ని అంగీకరిస్తావా? మొక్కలు వాటి పరిమాణానికి సమానంగా నేలనుండి లవణాలను గ్రహిస్తే ఏం జరుగుతుందో ఊహించి రాయండి?

## 3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు

9. పుష్పాలతో సహజ సిద్ధమైన సూచికలను తయారుచేసే ప్రయోగాన్ని మీ తరగతి గదిలో ఏ విధంగా నిర్వహించారో వివరించండి?

10. "వేడిచేస్తే గాలి వ్యాకోచిస్తుంది" అని నిరూపించే ప్రయోగంలో మీ పరిశీలనాంశాలను రాయండి?

## 4. సమాచార సేకరణ - ప్రాజెక్టు పనులు

11. క్రింది పట్టికలో ఒక కారు వివిధ సమయాలలో ప్రయాణించే దూరాలు క్రింది విధంగా ఉన్నాయి.

| కాలము | ప్రయాణించిన దూరము |
|---|---|
| 0 నిమిషాలు | 0 కి.మీ |
| 10 నిమిషాలు | 15 కి.మీ |
| 20 నిమిషాలు | 25 కి.మీ |
| 30 నిమిషాలు | 38 కి.మీ |
| 40 నిమిషాలు | 60 కి.మీ |

పై పట్టికను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానము రాయుము?

ఎ) కారు ప్రయాణించిన మొత్తం దూరం ఎంత?

బి) ప్రయాణానికి కారు తీసుకున్న మొత్తము కాలము ఎంత?

సి) కారు వేగము మొత్తము ప్రయాణంలో ఒకే విధంగా ఉందా?

డి) కారు మొదటి 10 నిమిషాలలో ప్రయాణించిన దూరం ఎంత?

12. మీ మిత్రుల ఇళ్ళకు వెళ్ళి సేకరించిన విద్యుత్ వినియోగ రీడింగ్ వివరాల ఆధారంగా విద్యుత్ వినియోగంపై మీరు గమనించిన అంశాలు రాయండి?

## 5. బొమ్మలు గీయడం - నమూనాలు తయారుచేయడం

13. పట్టుపురుగు జీవిత చరిత్రను తెలిపే పటం గీచి వివిధ దశలను గుర్తించుము?

14. విద్యుత్ ఘటము, బల్బ్, స్విచ్, కలిగిన విద్యుత్ వలయం పటాన్ని గీయండి?

## 6. సౌందర్యాత్మక స్పృహ - ప్రశంస - విలువలు

15. ప్రతిమ "ఉష్ణం ఒక శక్తి స్వరూపము" అని చెప్పింది. ఆమెను నీవు ఎలా సమర్ధిస్తావు?
16. ఒకవేళ మీరున్న ప్రదేశంలో తుఫాను సంభవిస్తే మీ ఇరుగు పొరుగు వాళ్ళకు ఎలా సహాయ పడతావు?
17. పెరిస్కోపు సహాయంతో మిలటరీ జవానులు తాము బయటకు కనబడకుండా శత్రువులను గమనించగలరు. పెరిస్కోపు యొక్క ఈ ఉపయోగాన్ని నీవెలా ప్రశంసిస్తావు?

## 7. జీవ వైవిధ్యం పట్ల సున్నితత్వం - నిత్యజీవిత అన్వయం

18. కరెంట్ లేకపోతే ప్రపంచమంతా ఆగిపోయినట్లు అనిపిస్తుందని గీతిక చెప్పింది. ఆమె ఎందుకు అలా చెప్పిందో రాయండి?
19. ఒక వీధిలోని అన్ని ఇళ్ళు అద్దాలతో అలంకరించి ఉన్నాయనుకోండి. ఆ వీధిలో ఎగరడానికి పక్షులకు ఏమైనా ఇబ్బంది కలుగుతుందా? ఎందుకు?
20. ఎూతికాహారులు పర్యావరణాన్ని పరిశుభ్రం చేయడంలో తోడ్పడుతాయని మీరెలా చెప్పగలరు

## సామాన్యశాస్త్రము – 7వ. తరగతి.

## భారత్వ పట్టిక

సిలబస్ ; నవంబరు 2012 వరకు

| క్ర.సం | పాఠం పేరు | నెల | విద్యాప్రమాణము | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | వి.ప్ర I | వి.ప్ర -II | వి.ప్ర -III | వి.ప్ర -IV | వి.ప్ర -V | వి.ప్ర -VI | వి.ప్ర -VII | మొత్తం |
| 1 | ఆహారంలోని అంశాలు | జూన్ | 1 | | | | | | | 1 |
| 2 | ఆమ్లాలు - క్షారాలు | జులై | | | 1 | | | | | 1 |
| 3 | పట్టు - ఉన్ని | జులై | 1 | | | | 1 | | | 2 |
| 4 | చలనం - కాలం | ఆగష్టు | | | | 1 | | | | 1 |
| 5 | ఉష్ణము | ఆగష్టు | | | | | | 1 | | 1 |
| 6 | వాతావరణం - శీతోష్ణస్థితి | సెప్టెంబరు | | 1 | | | | | | 1 |
| 7 | విద్యుత్ ప్రవాహం - ఫలితాలు | సెప్టెంబరు | 1 | | | 1 | 1 | | 1 | 4 |
| 8 | గాలి పవనాలు - తుఫానులు | అక్టోబరు | 1 | 1 | 1 | | | 1 | | 4 |
| 9 | కాంతి పరావర్తనం | నవంబరు | 1 | | | | | 1 | 1 | 3 |
| 10 | మొక్కలలో పోషణ | నవంబరు | | 1 | | | | | 1 | 2 |
| Total | | | 5 | 3 | 2 | 2 | 2 | 3 | 3 | 20 |